హైదరాబాద్ మేమంతా సిద్ధం

ఘనంగా వైఎస్సార్‌సీపీ అభిమానుల ఆత్మీయ సమ్మేళనాలు

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో 'హైదరాబాద్ మేమంతా సిద్ధం'సభలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైఎస్సార్‌సీపీ అభిమానుల ఆత్మీయ సమ్మేళనాలకు సీమాంధ్ర ప్రజలు భారీగా తరలివచ్చారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థులు రఘురాంరెడ్డి, అనబత్తుల శివకుమార్, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, కల్పలత, సాక్షి ఫైనాన్స్ డైరెక్టర్ ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎంఈవీ ప్రసాద్‌రెడ్డి, హనుమంతరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి వైఎస్సార్ అభిమాన సంఘం రూపొందించిన 'సమరానికి మేము సిద్ధం'అనే పాటల సీడీని వారు విడుదల చేశారు. ఆంధ్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ మరోసారి సీఎం కావాలని అన్నారు. నిర్వాహకులు ఎస్వీ సుబ్రమణ్యం, భాణరాగవు, సునీల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కరరెడ్డి, రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని ప్రజలు సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

– కూకట్‌పల్లి





కూకట్‌పల్లి వైఎస్సార్ అభిమాన సంఘం రూపొందించిన 'సమరానికి మేము సిద్ధం' అనే పాటల సీడీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు



జగన్ లాంటి నేత దొరకడం బహుజనుల అదృష్టం

నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

కూకట్‌పల్లి: నిజాంపేట్‌లోని కొలను రాఘవరెడ్డి గార్డెన్‌లో ఆదివారం 'మేమంతా సిద్ధం'వైఎస్సార్‌సీపీ అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన ప్రజలు 2500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. జగన్ అంటే కేవలం ఒక సంక్షేమమే కాదని అట్టడుగును ఉన్న ఎంతో మంది బీసీలను ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్ది చట్టసభల్లోకి తీసుకొచ్చారన్నారు. బహుజనులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా తనను నిలబెట్టారని అన్నారు. గతంలో ఎన్నో పార్టీలు బీసీలు, ఎస్సీ ఎస్టీలను అణగదొక్కారని గుర్తుచేశారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించి గౌరవించారు. ఇలాంటి నాయకుడు దొరకడం బహుజనుల అదృష్టమని కొనియాడారు.

– నరసారావుపేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్షల కోట్లతో సంక్షేమ పథకాలను చేపట్టడమేటి కాకుండా వాటిని అమలు చేసేందుకు ఇంటింటికీ చేరే విధంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని తెలిపారు. గతంలోని ప్రభుత్వాలు హస్తలాగవంతో లబ్ధిదారులకు మోసం చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం పారదర్శక, జవాబుదారితనంతో ముందుకు సాగిందన్నారు. మళ్లీ జగనే సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, విజయ్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి


పీజేఆర్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్వర్‌గౌడ్


కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌రావు


బాలానగర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్

భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, సంక్షేమ సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిచారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన అంబేడ్కర్ భారత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని నిర్మించడంలో క్రియాశీలకంగా వ్యవహరించారని వక్తలు కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి... వారి హక్కులకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


బాలాజీనగర్ డివిజన్ వివేక్‌నగర్‌లో..


హస్మత్‌పేట్ చౌరస్తాలో...


దయార్‌గూడలో..


ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో...


మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో..


హస్మత్‌పేట్ చౌరస్తాలో.. కార్పొరేటర్ ముద్దం


కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో..


జింకలవాడలో.. వడ్డేపల్లి రాజేశ్వరరావు


కూకట్‌పల్లిలో... మాధవరం కాంతారావు


పీజేఆర్‌నగర్‌లో...


బాలానగర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


వెంకటేశ్వరనగర్‌లో..


నివాళులర్పిస్తున్న బండి రమేష్, దండుగుల యాదగిరి


వడ్డేరబస్తీలో నివాళులర్పిస్తున్న పిట్ల మనోహర్


నివాళులర్పిస్తున్న తూము శ్రావణ్‌కుమార్


రామారావునగర్‌లో..


రిక్షాపుల్లర్స్ కాలనీలో...


పర్వత్‌నగర్‌లో..

రాధాకృష్ణ సిల్క్ సెంటర్ ప్రారంభం

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీలోని వాసవీ సిగ్నేచర్ షాపింగ్‌మాల్‌లో ఏర్పాటు చేసిన రాధాకృష్ణ సిల్క్ సెంటర్‌ను బుల్లితెర నటులు గౌతమి, వర్షా పాల్గొని ప్రారంభించారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తమ 3వ షోరూంను కేపీహెచ్‌బీలో ఏర్పాటు చేశామని ఫౌండర్ చైర్మన్ ప్రేమ్‌సేథ్ తెలిపారు.

ఈటల రాజేందర్‌ను గెలిపించాలి


వివేకానందనగర్‌లో ప్రచారం చేస్తున్న శ్రీలక్ష్మియాదవ్, తదితరులు

మోతీనగర్: వివేకానందనగర్‌లో అల్లాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పులిగోల శ్రీలక్ష్మియాదవ్ ఆధ్వర్యంలో గడపగడపకు బొట్టు పెట్టి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, యువత బీజేపీ వైపే ఉన్నారని అన్నారన్నారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో రాజేందర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు హరికృష్ణ, శ్రీనివాస్, కృష్ణ, సతీష్, శ్రీమన్, వీరాంజనేయులు, వెంకటేశ్, వసంత, నిర్మల, హరిత, శ్రావణి, లక్ష్మి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



మూసాపేట: మూసాపేట జనతానగర్‌లోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేష సంక్రమణం విషు పండగ సందర్భంగా పంతులు సభాపతి పవన్‌కుమార్ శర్మ సమక్షంలో ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం 5గంటలకు శ్రీ మహాగణపతి హోమం, స్వామి వారికి నవవిధ పంచామృత మహాభిషేకం, అలంకార దర్శనం, మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదానం, రాత్రి 7గంటలకు అయ్యప్ప పడిపూజ, అల్పాహారం నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం


హనుమాన్‌నగర్‌లో కలశాల గ్రామోత్సవం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు, భక్తులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ శ్రీ నల్లపోచమ్మ దేవాలయం శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. గణపతి పూజ, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం కలశాలను సంప్రోక్షణ, గ్రామోత్సవం చేశారు. సోమవారం ఆలయ శిఖరంపై ప్రతిష్ఠ అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు విఠల్, నర్సింహాచారి, వెంకటయ్య, బాలుయాదవ్, ఎర్రన్న, విఠల్, విరేశ్‌యాదవ్, శ్రీనివాస్, రామిరెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యవేక్షణలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పరిచయం చేశారు. గత 10 ఏళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ హయంలో ఎన్నో వేల కోట్ల రూపాయాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్ ఆదర్శంగా మారిందన్నారు. ప్రతి గల్లీకి పార్కులు, సీసీరోడ్లు, ఇండోర్ స్టేడియంలు, ఫ్లెటైవర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, సురేశ్ రెడ్డి, నాగేశ్వరరావు, కట్టా నర్సింగరావు, పాతూరు గోపి, రాజేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీకాలనీలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

సాక్షి, సిటీబ్యూరో: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై రై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ వేలూరుకు చెందిన కుంచపు రాజు (44) అడ్డ కూలీగా పని చేసుకుంటూ కూకట్‌పల్లి ప్రకాశ్నగర్‌లో జీవిస్తున్నాడు. ఇతని భార్య చనిపోయింది. ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి అయింది. ఒక కుమార్తె, కొడుకులతో కలిసి ఉంటున్నాడు. ఎప్పటిలాగే అడ్డ కూలీగా భాగ్యనగర్ కాలనీలోని ఓ హోటల్ లో పని చేసేందుకు వెళ్లి డ్రిల్లింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అందంగా ఉండే ప్రతి ఒక్కరూ సెలబ్రిటీయే..

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి

లక్డీకాపూల్: తెరపైనే కాదు.. రియల్ లైఫ్‌లో అందంగా ఉండే ప్రతి ఒక్కరూ సెలబ్రిటీయేనని టాలీవుడ్ సినీ దర్శక, నిర్మాత దాసరి మారుతి అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని లులు మాల్ రోడ్డులో ఓ క్లినిక్‌ను డైరెక్టర్ మారుతీ ప్రారంభించారు. ఫేషియల్ కాస్మెటిక్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ రఘు సాయిరామ్ తెరుపల్లి, కాస్మోటాలజిస్ట్ డాక్టర్ మనోజ్ బొజ్జా మాట్లాడతూ... అత్యాధునిక టెక్నాలజీ సౌకర్యాలతో హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, ఫేషియల్ కాస్మోటిక్స్, లేజర్ ట్రీట్ మెంట్స్ తమ క్లినిక్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డా. శ్వేత బెడిగి, డాక్టర్ మానుష మోదుగు, వెంకటేష్ ఏలేగుపల్లి, బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ మారుతి